సాక్షి
మహబూబ్‌నగర్
శనివారం, 27, జనవరి, 2024

గరిష్టం/కనిష్టం
34.2 /19.1

వాతావరణం
ఆకాశం అప్పుడప్పుడు మేఘావృతమై ఉంటుంది. తెల్లవారు జామున, రాత్రి చల్లని గాలులు వీస్తాయి.



'జిల్లా ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులందరూ పునరంకితం కావాలి. ప్రజల సంక్షేమం కోసం అనేక రకాల పథకాలు అమలు చేస్తున్నాం. ప్రతి పేదోడికి ప్రభుత్వ ఫలాలు అందేలా అంకితభావంతో పని చేయాలి.'
- జి.రవినాయక్, కలెక్టర్

న్యూస్‌రీల్

నేటినుంచి పద్యనాటక ప్రదర్శనలు

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ సహకారంతో శ్రీమిత్ర కళానాట్యమండలి ఆధ్వర్యంలో శనివారం నుంచి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో పద్యనాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు మండలి అధ్యక్ష, కార్యదర్శులు వి.మనోహర్‌రెడ్డి, నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తొలిరోజు శ్రీకృష్ణరాయబారం, శ్రీరామాంజనేయ యుద్ధం, అశ్వత్థామ ఏకపాత్రాభినయం, గయోపాఖ్యానం యుద్ధం ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. 28న వివిధ నాటకాలతో పాటు మాయసభ దుర్యోధన, రావణ బ్రహ్మ ఏకాపాత్రాభినయం ప్రదర్శనలు ఉంటాయని, ప్రజలు నాటకాలను తిలకించాలని కోరారు. సీనియర్ రంగస్థల నటులు కె.జనార్ధన్‌రెడ్డిని ఘనంగా సత్కరిస్తామని తెలిపారు.

28న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు

మహబూబ్‌నగర్ క్రీడలు: భద్రాద్రి కొత్తగూడెంలో వచ్చేనెల 10న జరిగే 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల ఎంపికలను ఈ నెల 28న జిల్లాకేంద్రంలోని మెయిన్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి జి.శరత్‌చంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్-8, అండర్-10, అండర్-12, అండర్-14 లోపు బాలబాలికలకు ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తామని, ఆసక్తి గల క్రీడాకారులు ఎస్ఎస్‌సీ మెమో, తహసీల్దార్ ద్వారా కుల ధ్రువ పత్రం, జనన ధ్రువపత్రాలతో కోచ్‌లు ఆనంద్, సునీల్‌లకు రిపోర్ట్ చేయాలని కోరారు. వివరాల కోసం 94406 56162, 94921 77535 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎస్సీ కార్పొరేషన్ భూమిని కాపాడాలని వినతి

మహబూబ్‌నగర్ రూరల్: జిల్లాకేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో 247, 250 సర్వేనంబర్లలో గల ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన భూమిని కాపాడాలంటూ శుక్రవారం దళిత సంఘం నాయకులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. 5.30 ఎకరాల విస్తీర్ణంలో గల భూమి అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొందరు అక్రమార్కులు దర్జాగా కబ్జా చేస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఎస్సీ కార్పొరేషన్ భూమిని స్వయంగా తానే పరిశీలిస్తానని, ఆ తర్వాత దళితులకు ఉపయోగపడేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మామిడి సామెల్, కావలి కృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్, బొక్కి రాములు, పసుల రాజు, రామచంద్రయ్య, ఇప్పలపల్లి బాలకృష్ణ, బొర్ర సురేష్, కృష్ణ ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వీటిని వ్యతిరేకిస్తూ శుక్రవారం జిల్లాకేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి తెలంగాణచౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి వారు మాట్లాడారు. నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలతో పెట్టుబడిదారుల ఆస్తులు పెరిగి, కార్మికుల వేతనాలు పడిపోయాయని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 8 గంటల పని కొనసాగించాలని, కార్మిక హక్కులను కాపాడాలన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. పీఎఫ్, పెన్షన్‌ను షేర్‌మార్కెట్‌లో పెట్టడం తగదన్నారు. నిరుద్యోగంతో పాటు ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు కనీసం నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని పేర్కొన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో రవాణా రంగం కునారిల్లుతోందని, మరోవైపు మతోన్మాదం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీని ఇంటికి పంపే కార్యక్రమం చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వచ్చే నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఆయా సంఘాల నాయకులు కిల్లె గోపాల్, ఎం.రాంమోహన్, రాములుయాదవ్, నల్లవెల్లి కురుమూర్తి, కోశాధికారి బి.చంద్రకాంత్, రాజ్‌కుమార్, గోనెల రాములు, మల్లికార్జున్, శోభన్, రమేష్, విశ్వనాథం, ముక్తార్‌ఖాన్, రవి నాయక్, గణేష్, నరసింహులు, సయ్యద్ పాల్గొన్నారు.



అభివృద్ధికి పెద్దపీట

ప్రజలకు సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో 13.86 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం
- రైతు భరోసా కింద 1,46,311 మంది ఖాతాల్లో రూ.71 కోట్లు జమ
- ప్రజా పాలనకు 2,64,022 దరఖాస్తులు
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ జి.రవినాయక్

పాలమూరు: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాను డిసెంబర్ 9వ తేదీ నుంచి అమల్లోకి తీసుకొచ్చిందని, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ జి.రవినాయక్ పేర్కొన్నారు. అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. 75వ గణతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి హాజరు కాగా.. కలెక్టర్ రవినాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కవాతులో భాగంగా పరేడ్ కమాండర్ ఆర్ఐ నగేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 13,86,853 మంది మహిళలు బస్సుల ద్వారా ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రభుత్వం రూ.5 లక్షలు ఉన్న వైద్య సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. జిల్లాలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించడానికి 441 గ్రామ పంచాయతీలు, మూడు మున్సిపాలిటీల్లో 47 బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బృందాల ద్వారా 2,64,022 దరఖాస్తులు స్వీకరించి 1,389 మందితో ఆన్‌లైన్ చేయించామని వివరించారు. జిల్లాలో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా పథకంలో భాగంగా యాసంగి 2023–24 సీజన్‌లో జిల్లాలో మొత్తం 2,33,23 మంది రైతులకు రూ.231 కోట్లు కేటాయించామని, ఇప్పటి వరకు 1,46,311 మంది రైతులకు రూ.71కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి ఆయా బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



సంప్రదాయ నృత్యం చేస్తున్న చిన్నారులు

సమరయోధులకు సన్మానం..

గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ జి.రవినాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఒక్కొక్క సమరయోధుడిని శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించింది.



జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మొదటగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి విద్యార్థులు నృత్యం చేశారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్(ధర్మపూర్) విద్యార్థులు వివిధ పాటలకు చేసిన నృత్యం విశేషంగా అలరించింది. కేజీబీవీ నవాబ్‌పేట, మహాత్మాగాంధీ రోడ్ హైస్కూల్, జ్యోతిరావ్‌పూలే రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల(భూత్పూర్) విద్యార్థులు నృత్యాలు కట్టిపడేశాయి. కాగా.. జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించారు.



స్టాల్స్ ప్రదర్శన

పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన పలు రకాల ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, కలెక్టర్ జి.రవినాయక్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్ తిలకించారు. ఈ సందర్భంగా స్టాల్స్ నిర్వాహకులను ప్రశంసించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, డీఆర్ఓ రవికుమార్, అదనపు ఎస్పీ రాములు, శిక్షణ ఎస్పీ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.



పరేడ్ మైదానంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

అందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలి



జాతీయజెండాకు వందనం చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఉద్యోగులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందాలని జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంపై ఆమె జాతీయజెండాను ఆవిష్కరించారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు పేదలకు అందించడం ప్రభుత్వ ఉద్యోగులు కర్తవ్యమని అన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఉన్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలితాలు అందుతున్నాయంటే అది ఆయన కృషి అని పేర్కొన్నారు. జ్యాంగాన్ని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి విధి అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతి, డిప్యూటీ సీఈఓ మున్ని, పీఆర్ ఈఈ నరేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీహరి, విజయ్ కుమార్, ఆనంద్, ఇజాజ్, రవి పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన డీఐజీ చౌహాన్



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఐజీ, ఎస్పీ ఇతర పోలీస్ అధికారులు

పాలమూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జోగుళాంబ జోన్ -7 కార్యాలయంలో వద్ద డీఐజీ ఎల్ఎస్ చౌహాన్‌కు పోలీసు సిబ్బంది గౌరవవందనం సమర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం, క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా కోర్టు భవన ఆవరణలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి, జిల్లా జైలులో సూపరింటెండెంట్ వెంకటేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అవిశ్వాసానికి వేళాయె..

- క్యాంపు నుంచి పాలమూరుకు తరలిరానున్న కౌన్సిలర్లు
- నేడు మధ్యాహ్నం 12.30 గంటలకు అవిశ్వాస తీర్మానం
- విప్ జారీ చేసినా.. పెద్దగా పట్టించుకోని కౌన్సిలర్లు



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేష్‌కుమార్‌లపై శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఉదయం 11 గంటలకే మహబూబ్‌నగర్ మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం కలెక్టర్ జి.రవినాయక్ సమక్షంలో ప్రారంభమవుతుందని అధికారులు ప్రకటించారు. కాగా, కొన్ని రోజుల క్రితం రెండు గ్రూపులుగా విడిపోయి గోవాకు విహారయాత్రకు వెళ్లిన కౌన్సిలర్లు నేరుగా సమావేశానికి హాజరుకానున్నారు. ఇక ఆయా పార్టీల నేతలు తమ కౌన్సిలర్లకు పార్టీ విప్ జారీ చేసిన విషయం విదితమే. వీరిలో బీఆర్ఎస్‌కు చెందిన మెజారిటీ సభ్యులు విప్‌ను తీసుకోలేదు. ఇదిలాఉం డగా 36 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లు తమ వైపే ఉన్నట్లు ఆనంద్‌గౌడ్ వర్గం.. మరో శిబిరంలో 15 మంది ఉన్నట్లు ఎవరికి వారు చెబుతుండటం గమనార్హం. అయితే ఈ సమావేశానికి గైర్హాజరు కావాలని కొందరు కౌన్సిలర్లు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కోరానికి 33 మంది సభ్యుల అవసరం ఉండగా.. ఇంతకు ఎంతమంది హాజరై అవిశ్వాసానికి చేతులెత్తుతారో కొన్ని గంటల్లోనే తేలిపోనుంది.

2020 ఎన్నికల్లో ఇలా..

అప్పట్లో 2020 జనవరిలో మహబూబ్‌నగర్ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించగా బీఆర్ఎస్ నుంచి 30 మంది, స్వతంత్రులు ఆరుగురు, కాంగ్రెస్, బీజేపీ నుంచి ఐదుగురు చొప్పున, ఎంఐఎం నుంచి ముగ్గురు మొత్తం 49 మంది ఎన్నికయ్యారు. మెజారిటీ సభ్యులు బీఆర్ఎస్ నుంచి గెలుపొందినందున బీసీ జనరల్ కేటగిరీకి రిజర్వ్ కావడంతో చైర్మన్‌గా రెండో వార్డు కౌన్సిలర్ కేసీ నర్సింహులును ఎంపిక చేశారు. అయితే కొన్ని నెలలకే ఆరుగురు స్వతంత్రులు, ఆ తర్వాత కాంగ్రెస్‌కు చెందిన నలుగురు, బీజేపీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో ఈ కౌన్సిల్‌లో బీఆర్ఎస్ బలం 42కు చేరింది. ఇక శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు బీఆర్ఎస్ నుంచి నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం కౌన్సిల్‌లో బీఆర్ఎస్‌కు 37 మంది, కాంగ్రెస్‌కు ఐదుగురు, ఎంఐఎంకు నలుగురు, బీజేపీకి ముగ్గురు ఉన్నారు.

అవిశ్వాసం నెగ్గేందుకు క్యాంప్ రాజకీయాలా?

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పాలమూరులో బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లు ఒక్కటై కాంగ్రెస్‌కు మద్దతు పలకడం ఎంతవరకు సమంజసమని డీసీసీబీ వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం న్యూటౌన్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. అవిశ్వాసం నెగ్గేందుకు కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేయడమే గాక క్యాంప్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఈ సహకారం కొనసాగుతుందా? అనేది బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు సమాధానమివ్వాలన్నారు. ఈపాటికే పార్టీ తరపున విప్ జారీ చేశామని, ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్‌తో ప్రతి కౌన్సిలర్ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకు అవిశ్వాసం ద్వారా ఏమి సాధించదల్చుకున్నారో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సమావేశంలో ముడా మాజీ డైరెక్టర్ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులుయాదవ్, సుల్తాన్, నయీం, రషీద్, రాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



బాలానగర్: విద్యతోనే అంబేడ్కర్ గొప్ప వ్యక్తి అయ్యి, అందరికీ ఆదర్శంగా నిలిచారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరంచుకుని మండల కేంద్రంలోని రింగ్‌రోడ్డు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు నెరవేర్చాలంటే చదువుతోనే సాధ్యమని తెలిపారు. అందుకే ఉమ్మడి మండలంలోని రూ.70 లక్షల సీఎస్ఆర్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యతోనే తలరాత మారుతుందని గట్టిగా నమ్మిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చి ఎంతో మందిని చదువుకు దగ్గర చేసిందన్నారు. రానున్న రోజుల్లో విద్యకు మరింత నిధులు తీసుకువస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బుక్కులు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఆయన వెంట సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఎస్ఐలకు స్థానచలనం

మహబూబ్‌నగర్ క్రైం: ఉమ్మడి పాలమూరు జిల్లాలో 21 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.



ఎస్ఐ	ప్రస్తుతస్థానం	బదిలీస్థానం
జి.విజయ్‌కుమార్	నారాయణపేట టౌన్	మహబూబ్‌నగర్ రూరల్
కె.వెంకటేష్	దేవరకద్ర	హన్వాడ
జి.గోకరి	ఊట్కూర్	చిన్నంబావి
క్రిష్ణ ఓబుల్‌రెడ్డి	చిన్నంబావి	వీఆర్ వనపర్తి
కె.రవి	హన్వాడ	వీఆర్ మహబూబ్‌నగర్
కె.గోవర్ధన్	ఎస్ఐ-1 అచ్చంపేట	నారాయణపేట రూరల్
కె.మురళి	మదనపురం	మరికల్
సి.హరిప్రసాద్‌రెడ్డి	మరికల్	వీఆర్ వనపర్తి
జి.రాఘవేందర్	జడ్చర్ల	కోయిలకొండ
పి.విజయ్‌భాస్కర్	కోయిలకొండ	వీఆర్, మహబూబ్‌నగర్
వసంత	డీఎస్‌బీ,నారాయణపేట	దామరగిద్ద
ఏ.వెంకటేశ్వర్లు	ఎస్ఐ-1, మ.నగర్ రూరల్	నారాయణపేట టౌన్
వి.రమేష్	వీఆర్, మహబూబ్‌నగర్	ధన్వాడ
పి.రమేష్	ధన్వాడ	వీఆర్, మహబూబ్‌నగర్
పి.శ్రీనివాస్‌రావు	దామరగిద్ద	వీఆర్, నారాయణపేట
వై.భాగ్యలక్ష్మీరెడ్డి	డీటీసీ, జడ్చర్ల	మక్తల్
పర్వతాలు	మక్తల్	వీఆర్, నారాయణపేట
వి.సతీష్	వీఆర్, నాగర్‌కర్నూల్	పెద్దకొత్తపల్లి
రామన్‌గౌడ్	వీఆర్,నాగర్‌కర్నూల్	పెంట్లవెల్లి
పి.రాజు	పెద్దకొత్తపల్లి	వీఆర్,నారాయణపేట
బి.సురేష్	పెంట్లవెల్లి	వీఆర్,వనపర్తి

రిపబ్లిక్‌డే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

స్టేషన్ మహబూబ్‌నగర్: రిపబ్లిక్‌డే స్ఫూర్తితో రాజ్యాంగ విలువలను రక్షించుకుందామని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలోని గత ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అప్రజాస్వామిక పాలన చేశారని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన తీసుకొచ్చినట్లు తెలిపారు. బీజేపీ హిందుత్వం పేరుతో మతాల మధ్య ప్రజలను విడదీస్తున్నదని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం కాపాడడం, లౌకికవాదాన్ని తీసుకురావడం కోసం ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు రంగారావు, ఖాజామహేక్, వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, హర్షవర్ధన్‌రెడ్డి, జహీర్ అఖ్తర్, చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, అరవింద్‌రెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్, వసంత, బెక్కరి అనిత, సిరాజ్‌ఖాద్రీ, రాఘవేందర్‌రాజు, అరవింద్‌రెడ్డి, సాయిబాబా, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్‌అలీ పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉత్తమ సేవలకు ప్రశంసలు

జిల్లాలోని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవార్డులు ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పురస్కారాలను ప్రదానం చేశారు. పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ రవి నాయక్, జెడ్పీచైరపర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కలెక్టర్ రవినాయక్, జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఐఓ సత్యనారాయణమూర్తి



కె.శ్రీనివాస్, డీసీఎస్‌ఓ · వెంకటేశ్వర్లు, ఏడీ, ఐ అండ్ పీఆర్ · వి.బాబురావు, జీఎం, ఇండస్ట్రీస్ · ఎ.రవీందర్, డీఈఓ
మధుసూదన్‌గౌడ్, పశుసంవర్ధకశాఖ అధికారి · వీవీఎస్ సాయిబాబ, జిల్లా ఉద్యానశాఖ అధికారి · యాదయ్య, డీఆర్‌డీఓ · పి.కిషోర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి



ముదావత్ ఛత్రు, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి · కేవీఎస్ స్వామి, ఈఈ, ఆర్‌అండ్‌బీ · కె.కృష్ణ, డీఎంహెచ్‌ఓ · పి.శంకర్, ఏఓ, కలెక్టరేట్ · అఖిలప్రసన్న, తహసీల్దార్ · సీనయ్య, డీటీ · సువర్ణ, డీటీ · మహ్మద్ జాఫర్, డీటీ · రహ్మాన్, ఎస్‌ఏ · బాలసుబ్రమణ్యం, ఎస్‌ఏ · కృష్ణ, జేఏ (ఎలక్షన్ సెల్) · చంద్రశేఖర్, ఈడీఎం

కె.స్వప్నప్రియ, హెచ్‌డబ్ల్యూఓ · డి.మాధవి, హెచ్‌డబ్ల్యూఓ · కె.శ్యామల, హెచ్‌డబ్ల్యూఓ · వై.యాదయ్య, హెచ్‌డబ్ల్యూఓ · రాజు, తహసీల్దార్, మిడ్జిల్ · దేవేందర్, డీటీ · సి.అంజయ్య, జేఏ · ఎం.డి.జహంగీర్, ఆర్‌ఐ · డా.బి.శంకర్, పీఓ, సీహెచ్‌సీ · డా.జి.శరత్‌చంద్ర, ఎంఓ, దేవరకద్ర · డా.తన్వీర్, ఎంఓ, ఆర్‌బీఎస్‌కే · వి.హన్మంతరావు, డీపీఎంఓ (లెప్రసీ)

నాగజ్యోతి, స్టాఫ్ నర్స్, కొత్తాబాద్ · ఎస్‌ఎంటీ లిల్లీరోస్, ఎంపీహెచ్ఎస్(ఎఫ్) · దేవదాస్, డీఈఐసీ మేనేజర్ · ఎస్‌ఎం పుష్పలత, ఎస్‌ఏ · కె.మహేష్‌కుమార్, డీడీఎం · మర్కంటి ఎల్లమ్మ, ఆశా, పోలేపల్లి · సి.కార్తీక్, జేఏ · డా.నరేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ · డా.శామ్యూల్, సీనియర్ రెసిడెంట్ · అల్బినా, నర్సింగ్ సూపరింటెండెంట్ · జయశ్రీ, ఫార్మసీ సూపర్‌వైజర్ · లిల్లీరోస్, ఎస్‌ఎన్‌ఓ

సువర్ణ, ఎస్‌ఎన్‌ఓ · ఇ.నిర్మల, ఎస్‌ఎన్‌ఓ · మధుసూదన్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ · ఎస్.సురేష్‌కుమార్, ఏఎస్పీ (ఏఆర్) · జి.వి.రమణారెడ్డి, డీఎస్పీ(డీసీఆర్‌బీ) · ఎ.సైదులు, సీఐ · పి.శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ · కె.కృష్ణయ్య, సీఐ (డీఏఆర్) · ఎం.డి.అసదుల్లా, ఆర్‌ఎస్‌ఐ (డీఏఆర్) · వై.భాగ్యలక్ష్మీరెడ్డి, ఎస్‌ఐపీ, ఎలక్షన్ సెల్ · ఎ.విజయ్‌కుమార్, ఎస్‌ఐపీ, ఎలక్షన్ సెల్ · జి.మాధవరెడ్డి, ఎస్‌ఐపీ, అడ్డాకుల

డి.సురేష్, ఎస్‌ఐపీ, మహమ్మదాబాద్ · ఎం.ఎ.సాదిఖ్, ఏఆర్ఎస్ఐ, (డీఏఆర్) · వి.రవీందర్, ఏఆర్ హెచ్‌సీ, (డీఏఆర్) · ఎం.రాజేశ్వర్‌చారి, ఏఆర్ హెచ్‌సీ, (డీఏఆర్) · ప్రతాప్‌రెడ్డి, హెచ్‌సీ, టూటౌన్ · బి.దేవేందర్, హెచ్‌సీ, జడ్చర్ల పీఎస్ · విజయ్‌కుమార్, పీసీ, మహబూబ్‌నగర్ · సి.నరేష్, పీసీ, నవాబుపేట పీఎస్ · కె.శంకర్, పీసీ, రాజాపూర్ పీఎస్ · శ్రీనివాస్, పీసీ, బాలానగర్ పీఎస్ · కృష్ణయ్య, పీసీ, మూసాపేట పీఎస్ · నిరంజన్, పీసీ, సీసీకుంట పీఎస్

జి.నాగేశ్వర్, పీసీ, దేవరకద్ర పీఎస్ · హన్మిరెడ్డి, పీసీ, మహబూబ్‌నగర్ ఎస్‌బీ · వి.నాగరాజ్, పీసీ (డీఎస్‌బీ) · పి.ప్రశాంత్‌కుమార్, పీసీ (డీఎస్‌బీ) · సంధ్య, డబ్ల్యూపీసీ, మహబూబ్‌నగర్ · రవికుమార్‌దాస్, ఏఆర్ పీసీ (డీఏఆర్) · శ్రీశైలం, ఏఆర్ పీసీ (డీఏఆర్) · ఎం.కిషోర్‌కుమార్, ఏఆర్ పీసీ (డీఏఆర్) · రఘునాయక్, ఏఆర్ పీసీ (డీఏఆర్) · మల్లేష్, ఏఆర్ పీసీ (డీఏఆర్) · యాదగిరి, ఏఆర్ పీసీ (డీఏఆర్) · కుబ్రాబీ, డబ్ల్యూ హెచ్‌జీ (డీఏఆర్)

ముక్తార్, హెచ్‌జీ ఎలక్షన్ సెల్ · అశోక్‌కుమార్, హెచ్‌జీ డీఐజీ ఆఫీస్ · బషీరుద్దీన్, హెచ్‌జీ డీఐజీ ఆఫీస్ · ఏజీ ప్రసాద్, ఏఎస్ఐ, టౌన్-2 · ఎం.క్రిష్టాజీ, ఏఆర్ హెచ్‌సీ, డీఏఆర్ · జి.శ్రీనివాసులు, హెచ్‌సీ, మిడ్జిల్ · కె.విజయ్‌కుమార్, హెచ్‌సీ, ఎస్‌డీపీఓ ఆఫీస్ · ఎన్.సాయినిర్మల, డబ్ల్యూ ఏఎస్ఐ, రూరల్ · కె.క్రిష్టారెడ్డి, హెచ్‌సీ, రాజాపూర్ పీఎస్ · బి.క్రిష్ణయ్యగౌడ్, ఏఎస్ఐ · అబ్దుల్ జమీర్, ఏఆర్ ఎస్ఐ, డీఏఆర్ · ఈ.రాములు, ఏఆర్ ఎస్ఐ, డీఏఆర్

జి.ఉషేనయ్య, ఏఆర్ ఎస్ఐ, డీఏఆర్ · పి.రాములు, ఏఆర్ ఎస్ఐ, డీఏఆర్ · మిర్జా అహ్మద్ బేగ్, పీసీ, సీసీఎస్ · ఎండి.జమీరుద్దీన్, ఏఆర్‌పీసీ, డీఏఆర్ · ఎ.సురేశ్‌కుమార్, పీసీ, దేవరకద్ర · సయ్యద్ యాసిన్, పీసీ, జడ్చర్ల పీఎస్ · ఆర్.సుదర్శన్‌రెడ్డి, ఏఎస్ఐ, భూత్పూర్ · బి.నారాయణరెడ్డి, సూపరింటెండెంట్ · డి.లక్ష్మీనారాయణ, డీజీటీ హెచ్‌ఆర్ · జె.రవికుమార్, ఏపీఎం · ఎం.వెంకటేశ్వర్లు, ఏపీఎం (హెచ్ఆర్) · కె.విష్ణుచారి, ఏపీఎం సీసీకుంట

ఎ.రాజు, సీసీ, అడ్డాకుల · విష్ణువర్ధన్‌రెడ్డి, టీఏ, హన్వాడ · రామేశ్వర్, పీఎస్, చౌదర్‌పల్లి · బాలరాజు, జేఏ, కోయిల్‌కొండ · మహ్మద్ షాలీ, జేఏ · జగదీష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ · ఎ.ఆంజనేయులు, ఏడీఏ · ఆర్.నాగన్న, ఏఈఓ · టి.జ్యోతి, జేఏ · జి.పెంటమ్మ, ఓఎస్ · కె.వెంకట్రాములు, సూపర్‌వైజర్ · జి.కమలాకర్, ఏసీఈ

కె.మంజులాదేవి, ఎంఈఓ, జడ్చర్ల · ఎం.రవిచందర్, డీఈఈ, జడ్చర్ల · బి.రంజిత్‌కుమార్, డీఈఈ, దేవరకద్ర · నవీన్‌కుమార్, డీఈఈ · వి.తార, డీఈఈ · పి.సునీత, సూపరింటెండెంట్ · ఆకుల నరేందర్, జమేదార్ · నరేష్, దఫేదార్ · రఘురాం, అటెండర్ · పి.రాజశేఖర్, అటెండర్ · కె.శ్రీదేవి, ప్రిన్సిపాల్, టీఎంఆర్ఎస్ · ఎం.శ్రీనివాసులు, ఏపీఓ

డా.వి.వెంకటేశ్వర్లు, వీఏఎస్ · జి.సత్యకృష్ణ, ఏఈ · ఎం.కృష్ణయ్య, హెచ్‌సీ ఎక్సైజ్ · సి.అనిల్‌కుమార్, పీసీ ఎక్సైజ్ · ఎ.గణపతిరెడ్డి, సీఐ ఎక్సైజ్ · ఎం.శ్యాంసుందర్, ఎస్‌ఏ · శ్రీనివాసులు, ఎల్ఎంజీపీ, దేవరకద్ర · కె.సతీష్‌కుమార్, ఏఏఈ, జడ్చర్ల · ఎం.రాజ్‌కుమార్, ఎస్‌ఓ · నాగేశ్వరి, సూపర్‌వైజర్, ఐసీడీఎస్ · బి.అరుణ, జేఏ, డీపీఓ · రహిమత్‌బాబా, జేఏ, డీపీఓ

జె.ఈశ్వర్, రేడియో ఇంజినీర్ · రాజేందర్, జేఏ · వై.లక్ష్మి, అటెండర్ · మహ్మద్ రఫియొద్దీన్, కంప్యూటర్ ఆపరేటర్ · జమియానాయక్, సైట్ ఇంజినీర్ · లక్ష్మీనారాయణరెడ్డి, హెడ్ వార్డర్ · పి.జీసిరెడ్డి, వార్డర్ · ఎన్.విజయలక్ష్మి, ఎస్‌ఏ · కె.లింగం, అటెండర్ · ఆర్.సుజాత, సర్వేయర్ · బి.ధర్మా, ఏడీఎఫ్ఓ · లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎల్ఎఫ్ఎం

కె.ఆంజనేయులు, హెచ్‌జీ · స్వేత, స్కౌట్స్ గైడ్ · కె.రాఘవేంద్రమ్మ, గైడ్, కేజీబీవీ · పి.మాధవరెడ్డి, అటెండర్ · నర్సింగ్‌నాయక్, చీఫ్ మేనేజర్, ఎస్‌బీఐ · రామకృష్ణానాయక్, డీఎం, ఏపీజీవీబీ · వెంకటేశ్వర్‌రెడ్డి, డీఎం, టీజీబీ, రంగారెడ్డిపల్లి · ఎస్.జయలక్ష్మి, అసిస్టెంట్ కుక్ · ఆర్.శోభారాణి, స్పెషల్ టీచర్ · ఎన్.మంజుల, కండక్టర్ · జి.వెంకటేశ్వర్లు, ఎస్‌ఏ · కె.వరప్రసాద్, ఆరోగ్యమిత్ర

మహబూబ్‌బాషా, ఈఓంటీ · బి.ఐ.బెంజమిన్, డీఈఈ · చంద్రయ్య, ఎఫ్ఆర్ఓ · శిల్పారాణి, ఎఫ్‌బీఓ · ఎం.రాధాశ్రీ, ఎఫ్‌బీఓ · ఎండీ సుల్తాన్‌అలీ, అటెండర్ · వై.శిరీష, ప్రిన్సిపాల్ · వాసవిదత్తార్, డీఎల్ · శిరీష, ఎంపీఎస్‌ఓ · సంధ్యారాణి, ఎంపీఎస్‌ఓ · వాణిశ్రీ, అటెండర్ · ఎం.వసంత, అటెండర్



మహబూబ్‌నగర్‌లో గిరిజన సాంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఉప్పొంగిన దేశభక్తి



గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉమ్మడి జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరేడ్ మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలతో మార్మోగిపోయింది. అయా కలెక్టర్లు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు. ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి ఉప్పొంగేలా ప్రదర్శనలు ఇచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

– సాక్షి నెట్‌వర్క్



పరేడ్ మైదానంలో అగ్ని మాపక శాఖ ప్రదర్శన



రైతుల కష్టాలను చూపే ప్రదర్శన..





జిల్లాకేంద్రంలో కవాతు నిర్వహిస్తూ..



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో సంఘం కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాలమూర్ ఎంపీ టికెట్‌ను ముదిరాజ్ వర్గానికి కేటాయించాలని.. అన్ని పార్టీలు ఆ విధంగా చొరవ చూపాలన్నారు. త్వరలో పాలమూర్ సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా హడక్ కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో సభ్యులుగా నరసింహనాయుడు, పెద్దవిజయ్, గోనెలశ్రీనివాసులు, శ్రీనివాసులు, మైత్రియాదయ్య ఎన్నికయ్యారు. గోపి ముదిరాజ్, శివకుమార్, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారిపై లైంగిక దాడి : బాలుడి అరెస్ట్

ఆత్మకూర్: ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి జరిగిన అమానుష ఘటనకు సంబంధించి నిందితుడైన 17 ఏళ్ల బాలుడిని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఆత్మకూర్ సీఐ రత్నం, ఎస్ఐ నరేందర్ తెలిపారు. వనపర్తి జిల్లా జోనల్ కోర్టులో హాజరుపరిచిన అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కాగా ఘటనపై ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం రాత్రి కేసు నమోదైన విషయం తెలిసిందే.

దాసరికొండప్ప పాలమూరుకే గర్వకారణం

దామరగిద్ద: అంతరించే దశలో ఉన్న ప్రాచీన సంగీత వాయిద్యం బుర్రవీణ కళాకారుడు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన దాసరి కొండప్పకు పద్మశ్రీ అవార్డు రావడం పాలమూరు జిల్లాకే గర్వకారణమని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇంటి వద్ద కొండప్పను కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. కొండప్ప కళను గుర్తించి పద్మశ్రీ పురస్కారం పొందేందుకు అర్హుడని భావించి, నెల రోజుల నుంచి ఆయన పేరును కేంద్ర ప్రభుత్వానికి తాను స్వయంగా ప్రతిపాదించానని శాంతికుమార్ గుర్తు చేశారు. పాలమూరు బిడ్డకు జాతీయ స్థాయి అవార్డు వచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. దేశంలో కనుమరుగవుతున్న బుర్రవీణ వంటి కళలను అత్యున్నత పురస్కారాల ద్వారా గుర్తించేందుకు దేశ ప్రధాని నరేంద్రమోదీ కృషిచేస్తున్నారని అన్నారు. తనతోనే అంతరించి పోతుందన్న బుర్రవీణ కథకు కొండప్ప ప్రాణం పోశాడని అభినందించారు. నేటి తరానికి కొండప్ప కళా నైపుణ్యం ఆదర్శనీయమన్నారు. బుక్కెడు బువ్వకోసం నేర్చుకున్న కళ నేడు దామరగిద్ద కీర్తిని దేశానికి తెలిసేలా చేసిందన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవంలో తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగురావ్ నామాజీ, రతంగ్‌పాండ్‌రెడ్డి, సత్యయాదవ్ పాల్గొన్నారు.



కొండప్పతో కలిసి మాట్లాడుతున్న శాంతికుమార్

షిరిడికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

● తల్లి, కొడుకు మృతి.. భర్త, కూతురికి గాయాలు

కొత్తకోట రూరల్: దైవదర్శనం కోసం కారులో ఓ కుటుంబం బయలుదేరింది. హైవేపై ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో కారు లారీని వెనుకనుండి ఢీకొనగా, భార్య, కుమారుడు మృతి చెందగా, భర్త, కూతురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తకోట పట్టణానికి చెందిన కృష్ణయ్య కూరగాయాల వ్యాపారం చేసేవాడు. వ్యాపారం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డోన్‌కు చెందిన వెంకట్రాముడితో కొన్నేళ్లుగా పరిచయం ఏర్పడింది. దీంతో రెండు కుటుంబాల వారు షిరిడి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. కృష్ణయ్య కొత్తకోట నుంచి భార్య వసుధ, కుమారుడు శ్రీమాన్, కూతురు లాక్యలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లగా వెంకట్రాముడు, అతని భార్య రోజారమణి, కుమారులు ప్రవీణ్, నవదీప్ వారి కారులో హైదరాబాద్‌కు వెళ్లారు. రెండు కుటుంబాల వారు ఒకే చోట కలుసుకుని గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి షిరిడికి కారులో బయలు దేరారు. కారును కృష్ణయ్య డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో రాత్రి వేళ షిరిడికి 50కిలోమీటర్ల దూరంలో ఔరంగాబాద్ జిల్లా వైజాపూర్ మండల సమీపంలోని హైవేపై ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో కారు లారీని బలంగా ఢీకొంది. కారులో ఉన్న కృష్ణయ్య భార్య వసుధ(26), కుమారుడు శ్రీమాన్(4)తో పాటు ప్రవీణ్(26) అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణయ్య, లాక్య, వెంకట్రాముడు, నవదీప్, రోజారమణికి గాయాలయ్యాయి. కొత్తకోటలోని కృష్ణయ్య తల్లిదండులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు షిరిడికి బయలు దేరివెళ్లారు.



వసుధ(ఫైల్)



శ్రీమన్(ఫైల్)

కమలం కసరత్తు తెలంగాణ నుంచే

- రేపు దేశంలోనే తొలి బీజేపీ లోక్‌సభ క్లస్టర్ సమావేశం
- మహబూబ్‌నగర్ భేటీకి హాజరుకానున్న అగ్రనేత అమిత్ షా
- ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్న కేంద్రమంత్రి



సాక్షి, హైదరాబాద్: బీజేపీ పార్లమెంటు ఎన్నికల కసరత్తు తెలంగాణ నుంచే ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లను 143 క్లస్టర్లు (మూడు, నాలుగేసి సీట్ల చొప్పున)గా, రాష్ట్రంలోని 17 సీట్లను 5 క్లస్టర్లుగా పార్టీ విభజించింది. ఈ నేపథ్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మహబూబ్‌నగర్‌లో ఆదివారం నిర్వహించనున్న క్లస్టర్ (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ ఎంపీ సీట్లు) ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశానికి బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. అలాగే కరీంనగర్ క్లస్టర్ (కరీంనగర్, జహీరాబాద్, మెదక్, చేవెళ్ల స్థానాలు)కు చెందిన కరీంనగర్ ఎంపీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్, ఆ పైస్థాయి కార్యకర్తలు దాదాపు 20 వేల మందితో భేటీ కానున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మహిళా వృత్తి నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు, మేధావులతోనూ సమావేశం కానున్నారు.

29న భేటీలకు ఛుగ్, మీనన్

వచ్చే ఏప్రిల్ లేదా మేలో లోక్‌సభ ఎన్నికలు జరగొచ్చుననే అంచనాల నేపథ్యంలో పూర్తిస్థాయి సన్నద్ధతపై పార్టీ నాయకత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఆదివారం అమిత్ షా పాలమూరులో వచ్చే ఎన్నికల్లో పార్టీ అనుచరించాల్సిన కార్యాచరణ, వ్యూహంపై నాయకులు, కార్యకర్తలకు వివరించనున్నారు. కరీంనగర్‌లో.. పోలింగ్ బూత్ కమిటీ, ఆ పైస్థాయి కార్యకర్తలు ఇంటింటికీ (జనసంపర్క్ అభియాన్) వెళ్లి పదేళ్లలో మోదీ సర్కార్ సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించి, కమలం గుర్తుకు ఓటేయాల్సిందిగా కోరేలా దిశానిర్దేశం చేయనున్నారు. హైదరాబాద్‌లో జరిగే మహిళా వృత్తినిపుణుల సమ్మేళనంలోనూ బీజేపీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన కార్యక్రమాలు వివరించడం ద్వారా మహిళల మద్దతును కూడగట్టే ప్రణాళికను అమలు చేయనున్నారు. దీనికి కొనసాగింపుగా ఈ నెల 29న జరిగే కరీంనగర్ క్లస్టర్ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశానికి పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్ హాజరుకానున్నారు. అదేరోజు ఆదిలాబాద్ ఎంపీ క్లస్టర్ (ఆదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ సీట్లు) పరిధిలో నిర్వహించనున్న ఎన్నికల నిర్వహణ కమిటీ భేటీలో జాతీయ కార్యదర్శి, రాష్ట్ర సహ ఇన్‌చార్జి అర్వింద్ మీనన్ పాల్గొననున్నారు.

టికెట్లకు పోటీ

ఒకవైపు పార్టీ ఎన్నికలకు సమాయత్తం అవుతుంటే మరో టికెట్ల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. అయితే సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపీలనే మళ్లీ పోటీకి దింపే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మిగతా 13 స్థానాల్లో వివిధ రూపాల్లో నిర్వహించే సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని సమాచారం. మోదీ ఆకర్షణ, అభివృద్ధి నినాదం పనిచేస్తుందన్న అంచనాల నేపథ్యంలో.. తెలంగాణలో మెజారిటీ ఎంపీ సీట్లలో బీజేపీ గెలిచే అవకాశాలున్నాయని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. రాష్ట్రంలోని అయిదారు మంది సిట్టింగ్ ఎంపీలు బీజేపీ వైపు చూస్తున్నట్టు బీజేపీ నేతలు చెబుతున్నారు. వారు ఇప్పటికే పార్టీ నాయకత్వంతో టచ్‌లోకి వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఇలావుండగా రాష్ట్రంలోని మొత్తం 17 సీట్లలో 5 బీసీలకు, 3 రెడ్డి, 5 ఎస్సీ.. ఎస్టీ, వెలమ, కమ్మ, బ్రాహ్మణ, లింగాయత్ లేదా వైశ్య సామాజిక వర్గాలకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం.

అమిత్ షా పర్యటన షెడ్యూల్

- ఆదివారం ఢిల్లీ నుంచి ఐఏఎఫ్ ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1.05 నిమిషాలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
- అక్కడి నుంచి బీఎస్ఎఫ్ హెలికాప్టర్‌లో 1.40కి మహబూబ్‌నగర్‌కు చేరుకుంటారు.
- 2.40 దాకా సుదర్శన్ ఫంక్షన్ హాల్లో జరిగే క్లస్టర్ మీటింగ్‌లో పాల్గొంటారు
- తర్వాత హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.55కు కరీంనగర్‌కు చేరుకుంటారు.
- సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య ఎస్ఆర్ఆర్ కాలేజీలో జరిగే సమావేశంలో పాల్గొంటారు.
- 6 గంటలకు హైదరాబాద్ చేరుకుని, 6.15 నుంచి 7.05 వరకు జేఆర్‌సీ కన్వెన్షన్ హాలులో మహిళా వృత్తి నిపుణులు, ఇతరులతో భేటీ అవుతారు.
- రాత్రి 7.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళతారు.

యుద్ధానికి 'సిద్ధం'!

నేడు 'భీమిలి'లో ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న ఏపీ సీఎం జగన్

- 175కు 175 అసెంబ్లీ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యం
- టీడీపీ–జనసేన పొత్తుల జిత్తులు.. కుతంత్రాలను చిత్తు చేసేందుకు శ్రేణులకు దిశానిర్దేశం



సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం/తగరపువలస (విశాఖ జిల్లా) : రాష్ట్రంలో రానున్న ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధమయ్యారు. ప్రజాక్షేత్రంలో వైఎస్సార్‌సీపీని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఒంటరిగా ఎదుర్కోలేక జనసేన సహా వివిధ పార్టీల జెండాలతో జతకట్టి.. కుటుంబాలను చీల్చుతూ పన్నుతున్న కుట్రలు, కుతంత్రాలను చిత్తుచేసి, విజయభేరి మోగించడానికి.. పార్టీ శ్రేణులను సిద్ధం చేయడానికి ఆయన నడుం బిగించారు. ఇందుకు 'సిద్ధం' పేరుతో రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో నాలుగు చోట్ల పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మొదటి సభను ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం సంగివలసలో శనివారం నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఉత్తరాంధ్రలోని 34 నియోజకవర్గాల నుంచి భారీఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరుకానున్నారు. సుమారుగా 15 ఎకరాల స్థలంలో ఈ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలో పార్టీ కార్యకర్తలనుద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగిస్తారు. అంతేకాక.. నియోజకవర్గాల వారీగా పలువురు కార్యకర్తలతో కూడా సీఎం ముఖాముఖి మాట్లాడనున్నారు. ఇక మ.3.30 గంటల నుంచి సా.5 వరకూ ఈ బహిరంగ సభ జరుగుతుంది.

నిధులైనా... విధులైనా...

▶ మొదటి పేజీ తరువాయి

పనులూ చేశారు. పంచాయతీల్లో నిధులు లేకున్నా.. చాలా మంది సర్పంచులు సొంత డబ్బుతోనో, అప్పులు తెచ్చో పనులు పూర్తి చేయించారు.

గడువు ముగుస్తుండటంతో..

ప్రస్తుతం గ్రామాల్లో సర్పంచులు, పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగుస్తోంది. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటికిప్పుడు గ్రామ పంచాయతీ (జీపీ) ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా లేనట్టు సంకేతాలు ఇచ్చింది. ఏప్రిల్, మే నెలల్లో లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో.. అవి ముగిశాక పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో.. వారినే మరో ఆరు నెలలు కొనసాగించేందుకు, లేదా వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందిని గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుత సర్పంచులలో చాలా వరకు బీఆర్ఎస్‌కు అనుకూలమైనవారేనన్న ఆలోచనతో ఉన్న కాంగ్రెస్ సర్కారు.. వారినే ఇన్‌చార్జులుగా కొనసాగించేందుకు సుముఖంగా లేనట్టు సంకేతాలు ఇచ్చింది. వచ్చే ఆరు నెలల పాటు (పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేదాకా) గ్రామాల్లో పాలన బాధ్యతను ప్రత్యేకాధికారులకు అప్పగించేందుకు మొగ్గుచూపుతోంది. ఇది సర్పంచులలో కలకలం రేపుతోంది.

'ప్రత్యేక'పాలనతో ఇబ్బందులేనంటూ..

ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన మొదలవబోతోందంటూ జిల్లా, మండల స్థాయిలో అధికారులు హడావుడి చేస్తున్నారని సర్పంచులు అంటున్నారు. సొంత నిధులతో కొత్త పంచాయతీ భవనాలు, శ్మశానవాటికలు, క్రీడా మైదానాలు వంటివి నిర్మించామని.. ఉపాధి హామీ, ప్రత్యేక అభివృద్ధి నిధి, రాష్ట్ర ఆర్థిక సంస్థ పరిధిలోని పనులు చేపట్టామని చెప్తున్నారు. తమ పదవీకాలం ముగిసేలోగా పెండింగ్ బిల్లులైనా ఇప్పించాలని, లేదా ఎన్నికలు జరిగేదాకా సర్పంచ్‌లుగా కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డికి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేస్తున్నారు. తాము రాజకీయ పార్టీల గుర్తులపై ఎన్నికకాలేదని, తమను ఒక రాజకీయపక్షానికే అనుకూలమైన వారిగా పరిగణించవద్దని కోరుతున్నారు. తమను క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేవారిగా గుర్తించాలని అంటున్నారు. ప్రత్యేకాధికారుల పాలన అంటే ఇబ్బందేనని.. గ్రామాల్లో అభివృద్ధి జరగదని సర్పంచులు పేర్కొంటున్నారు. అధికారులు కేవలం ఆఫీస్ వేళల్లోనే అందుబాటులో ఉంటారని.. వారాంతాలు, సెలవు రోజుల్లో వారిని సంప్రదించే అవకాశమే ఉండదని చెప్తున్నారు. దీనితో ప్రజలకు సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.

గ్రాంట్లపై ఆధారపడిన చోట సమస్య ఎక్కువ

ఏడాదికిపైగా పెండింగ్ బిల్లుల సమస్య వెంటాడుతోందని.. సొంత నిధులతో చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందిపడుతున్నామని సర్పంచ్‌లు చెప్తున్నారు. సొంత ఆదాయ వనరులు అధికంగా ఉన్న పలు మేజర్ గ్రామ పంచాయతీలు, పెద్ద గ్రామాల్లో ఇబ్బంది పెద్దగా లేదని.. ఆదాయ వనరులు అంతగా లేని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, గ్రాంట్లపై ఆధారపడిన మధ్య, చిన్న తరహా గ్రామాలకు సమస్య ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇలాంటి గ్రామ పంచాయతీల్లో రూ.6 లక్షల నుంచి రూ.11 లక్షల దాకా పెండింగ్ బిల్లులు ఉన్నాయని.. మొత్తంగా రూ.1,200 కోట్ల మేర బకాయిలు ఉండొచ్చని సర్పంచుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. గతంలో రాష్ట్ర ఆర్థిక సంఘం, ఇతర అభివృద్ధి నిధులు సకాలంలో విడుదలకాకపోవడంతోపాటు నిధుల వ్యయంపై ఫ్రీజింగ్ పెట్టడంతో పెండింగ్ బిల్లుల సమస్య పెరిగిందని అంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థికసంఘం నిధులు నేరుగా పంచాయతీలకే అందడంతో.. కొందరు సర్పంచులు కొంతమేర బిల్లులు రాబట్టుకోగలిగారని చెప్తున్నాయి.

కొనసాగిస్తే భరోసా!

గతంలో సకాలంలో బిల్లులు రాక, అభివృద్ధి, ఇతర పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక, ఇతర కారణాలతో పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని సర్పంచుల సంఘాలు గుర్తుచేస్తున్నాయి. అందువల్ల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం వెంటనే ఏదైనా హామీ ఇవ్వాలని కోరుతున్నాయి. లేకుంటే పంచాయతీలకు ఎన్నికలు జరిగేదాకా ఇప్పుడున్నవారినే కొనసాగిస్తే పెండింగ్ బిల్లుల రాకపై సర్పంచులకు భరోసా ఉంటుందని స్పష్టం చేస్తున్నాయి.

పెండింగ్ బిల్లుల సమస్యను వెంటనే పరిష్కరించాలి: యాదయ్యగౌడ్

ఫిబ్రవరి 1న తమ పదవీకాలం ముగుస్తున్నందున పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడ్డారని, అలాంటి వారి సమస్యలకు రాజకీయ రంగు రుద్దవద్దని విజ్ఞప్తి చేశారు. వివిధ పనులు చేసిన బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందిపడుతున్నామని.. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

రాజ్యాంగ స్ఫూర్తితో సంక్షేమ బాటలో

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- 99.5 శాతం ఎన్నికల వాగ్దానాలను అమలు చేశాం
- 56 నెలలుగా కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన



"మా ప్రభుత్వం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావిస్తూ 99.5 శాతం హామీలను అమలు చేసింది. కులమతాలు, ప్రాంతాలు, రాజకీయ వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తూ మన రాష్ట్రాన్ని దేశంలో ప్రత్యేకంగా నిలిపింది. విజయవాడ నడిబొడ్డున 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుతో నా ప్రభుత్వం సామాజిక న్యాయ సాధనను పునరుద్ఘాటించింది. సామాజిక సాధికారత నినాదం కాదు.. మార్గదర్శక విధానమని నిరూపించింది''

– జస్టిస్ అబ్దుల్ నజీర్, గవర్నర్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో సంక్షేమ ప్రగతి దిశగా పయనిస్తోందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గత 56 నెలలుగా లౌకిక, ప్రజాస్వామిక, గణతంత్ర విలువలను ప్రతిబింబిస్తూ పాలన సాగిస్తోందన్నారు. అణగారిన వర్గాల్లో ఆనందాన్ని నింపడమే లక్ష్యంగా మారుమూల ప్రాంతాలకూ అభివృద్ధి ఫలాలను చేరవేస్తున్నట్లు చెప్పారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పౌర సేవలను చేర్చి గ్రామ స్వరాజ్య భావనకు జీవం పోశామన్నారు. ఇప్పటి వరకు డీబీటీ ద్వారా రూ.2,52,943.48 కోట్లు, నాన్- డీబీటీ ద్వారా మరో రూ.1,68,151.08 కోట్లు కలిపి మొత్తం రూ.4,21,094.56 కోట్ల మేర ప్రజలకు ప్రయోజనం చేకూర్చినట్లు తెలిపారు. సంక్షేమంతోపాటు సామాజిక విప్లవాన్ని తెస్తూ నామినేటెడ్ పనులు, పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు మహిళలకు ప్రత్యేకంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. విద్య, వైద్య రంగాల్లో చరిత్రాత్మక మార్పులు తెచ్చిందని చెప్పారు. పుష్కలమైన వనరులు, అపార అవకాశాలతో ఏపీ పారిశ్రామికవేత్తలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా నిరుద్యోగం రేటు వేగంగా తగ్గిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

అహంకారంతోనే అధికారానికి దూరం



కల్వకుర్తి: బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు అహకారంతోనే అధికారానికి దూరమయ్యారని మాజీ ఎంపీ మందా జగన్నాథం అన్నారు. శుక్రవారం పట్టణంలోని జీఎస్ఆర్ కార్యాలయంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎంతో కాలంగా వివిధ పార్టీలలో ప్రజాప్రతినిధులుగా పనిచేసి ఆ పార్టీలోకి వెళ్తే.. అవమానాలే తప్ప మరేమి లేదని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిని ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి హోదాలో ఏదైనా చెప్పడానికి వెళ్తే.. గేటు ముందు కానిస్టేబులే ఆపి అవమానపరిచే వారని, అందుకే అవమానాలు భరించలేకనే కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు అధికారంలోనే ఉన్నామన్న భ్రమలో ఉంటూ ఊకదంపుడు పసలేని ప్రసంగాలు చేయటం సిగ్గుచేటని విమర్శించారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్టు తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కల్వకుర్తి జెడ్పీటీసీ మాజీ సభ్యులు అశోక్ రెడ్డి, బాలస్వామి, సర్పంచ్‌లు సుదర్శన్ రెడ్డి, ఆనందర్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 10–12సీట్లు గెలుస్తాం



మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

- ఈనెల 28న పాలమూరుకు అమిత్ షా
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

పాలమూరు: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు గెలుపొందడం ఖాయమని, ప్రధానంగా రాష్ట్రంలో 10 నుంచి 12ఎంపీ సీట్లు గెలుస్తామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని అవుతారన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ క్లస్టర్ సమావేశం నిర్వహిస్తున్నామని, మూడు పార్లమెంట్ స్థానాలకు కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సమయత్తంలో భాగంగానే ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతున్నాడని తెలిపారు. ఎన్నికల్లో పని చేసే విధానంపై మార్గనిర్దేశం చేయనున్నారని వెల్లడించారు. ఇటీవల దేశంలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు అయితే మూడు రాష్ట్రాల్లో మెజార్టీ స్థానాలతో బీజేపీ అధికారం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి, అరాచకాలపై ప్రజల్లో వ్యతిరేకత నింపింది బీజేపీ అని తెలిపారు. కానీ బీజేపీపై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు నిర్వహించి ప్రజలను కాంగ్రెస్ వైపు తిప్పి అతికష్టంగా గెలిచిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, పద్మజారెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, అందె బాబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీదే విజయం

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే విజయమని, రాష్ట్రంలో చాలా స్థానాల్లో గెలుస్తామని మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి రామచంద్రరావు అన్నారు. జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్లమెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న క్రమంలో ఇప్పటి నుంచే ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, పార్టీ గెలుపు కోసం నేతలతో పాటు కార్యకర్తలు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ జితేందర్‌రెడ్డి, శాంతకుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి కన్వెన్షన్ హాల్‌ను పరిశీలించిన ఎస్పీ



రెడ్డి కన్వెన్షన్ హాల్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

ఆదివారం మహబూబ్‌నగర్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన నేపథ్యంలో ఎస్పీ హర్షవర్ధన్ శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంతో పాటు రెడ్డి కన్వెన్షన్ హాల్‌ను పరిశీలించారు. హెలిప్యాడ్ కోసం ఏర్పాట్లతో పాటు సమావేశం జరిగే ప్రాంతంలో బందోబస్తుపై పోలీస్ అధికారులతో చర్చించారు. అలాగే బీజేపీ నేతలతో సైతం ఎస్పీ మాట్లాడారు. ఆయన వెంటన శిక్షణ ఎస్పీ చిత్తరంజన్, ఏఎస్పీ రాములు, డీఎస్పీ టి.మహేష్, సీఐలు సైదులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిలువురాళ్లను సందర్శించిన అదనపు కలెక్టర్



నిలువురాళ్లను సందర్శించిన అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

కృష్ణా: మండలంలో నిలువురాళ్ల చరిత్రను తెలుసుకునేందుకు శుక్రవారం నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ముడుమాల్ గ్రామంలోని నిలువురాళ్లను సందర్శంచారు. ఈ నిలువురాళ్లను అధ్యయనం చేయడానికి ప్రొఫెసర్ పుల్లరావ్ గురువారం నుంచి ఆ ప్రాంతంలోనే ఉండి వాటిని పరిశీలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జయింట్ కలెక్టర్ అక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ చారిత్రక నిలువురాళ్లు ఆదిమానవులు ఏర్పాటు చేసినవని, వీటి ద్వారా కాలచక్రం, రుతుచక్రం తెలుసుకునేవారన్నారు. ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు ప్రతి వారం విద్యార్థులకు ఈ అంశాలపై వివరిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస్, అంజాద్, నరేందర్, రాఘవేంద్ర, లక్ష్మణ్, రెవెన్యూ శాఖకు చెందిన మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్‌ను పరిశీలించిన పీయూ రిజిస్ట్రార్



బొటానికల్ గార్డెన్‌లో మొక్కనాటి నీళ్లుపోస్తున్న పీయూ రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గిరిజామంగతాయారు సందర్శించారు. ఆమెతో పాటు స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ మధుసూదరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ప్రవీణ్‌లు రాగా, వారికి ప్రిన్సిపాల్ డా. అప్పియా చిన్నమ్మ, గార్డెన్ సమన్వయకర్త డా.బి. సదాశివయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుభాషిణి స్వాగతం పలికారు. గార్డెన్‌లోని వివిధ విభాగాలను వారు పరిశీలించారు. గార్డెన్‌ను అభివృద్ధి చేస్తున్న పద్ధతిని ప్రశంసించారు. ఔషధ మొక్కలు, అంతరించిపోతున్న మొక్కలు, అలంకరణ మొక్కలు, హెర్బల్ లిప్‌స్టిక్ మొక్క, జీలుగ మొక్కల గూర్చి తెలుసుకున్నారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను సందర్శించారు. అనంతరం గార్డెన్‌లో మొక్కలు నాటారు.

వర్షాకాలం వరకు గ్రావిటీ కెనాల్ పూర్తి



గ్రావిటి కెనాల్‌కు సహకరించిన రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, అధికారులు

దేవరకద్ర: గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన కోయిల్‌సాగర్ గ్రావిటి కెనాల్ పనులను తిరిగి ప్రారంభించామని, వర్షాకాలం వరకు వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వెంకటాయపల్లి, గద్దెగూడెం పరిధిలో తిరిగి ప్రారంభమైన గ్రావిటి కెనాల్ పనులను ఎమ్మెల్యేతో పాటు ఇరిగేషన్ సీఈ రమణారెడ్డి, ఎస్ఈ చక్రధర్, ఈఈ ప్రతాప్‌సింగ్ పరిశీలించారు. కోయిల్‌సాగర్ నుంచి దేవరకద్ర పెద్ద చెరువు వరకు ఈ కెనాల్ ద్వారా నీటిని మళ్లించి 20 గ్రామాలకు గొలుసు కట్టు చెరువులు నీటిని అందిస్తామన్నారు. గత ప్రభుత్వం రైతులకు పరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. వారి అసమర్ధ పాలనతోనే పనులు నిలిచిపోయాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని వెల్లడించారు.

దేశ సమైక్యత కోసం కాంగ్రెస్ కృషి..

దేశ సమైక్యత కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసిన పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం ప్రజలను ఒక్కతాటిపై తీసుకురావడానికి కృషి చేశారన్నారు. ఇప్పుడు భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టి, ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవించే విధంగా వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం మతచిచ్చు పెడుతూ ప్రజలను విడగొడుతున్నదని, దేశంలో మత విద్వేషాలను రగిలిస్తున్నదని విమర్శించారు. స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర వహించిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేశామని, త్వరలో మరో రెండు గ్యారంటీలను అందిస్తామన్నారు. బీఆర్ఎస్ వారి అబద్ధపు మాటాలు నమ్మవద్దని కోరారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, అరవిందరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, వర్మ, నాగిరెడ్డి, జగదీశ్వర్, గోవర్ధన్, చంద్రమౌళి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



బాలికల చేతులపై బైక్ నడుపుతున్న కరాటే మాస్టర్



బాలికల పొట్టపై పెంకులు పగలగొడుతూ..

ఆత్మరక్షణకు కరాటే అవసరం

విద్యార్థినుల ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ అవసరమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నచింతకుంట మండల కేంద్రంలోని కస్తుర్బా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కరాటే శిక్షణలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. కాగా ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, చేతులపై బైక్ నడపటం, పొట్టపై పెంకులు పగలగొట్టడం లాంటి కరాటే విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

– చిన్నచింతకుంట

జిల్లా పరిషత్ నుంచే పేరొచ్చింది

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా పరిషత్ ద్వారానే తనకు మంచి పేరొచ్చిందని.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఉమ్మడి జిల్లా 2014–19 కి సంబంధించిన జెడ్పీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానికంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందరి ప్రేమాభిమానాలే తనను ఎమ్మెల్యేగా గెలిపించాయని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచినా తమలో ఒకడిననే భావించాలని.. ఏ అవసరం వచ్చినా సంప్రదించవచ్చని కోరారు. జెడ్పీమాజీ చైర్మన్ బండారి భాస్కర్ మాట్లాడుతూ తాను జెడ్పీ చైర్మన్‌గా ఉన్న పాలకమండలిలో సభ్యుడిగా ఉన్న శ్రీహరి ఎమ్మెల్యేగా గెలుపొందడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు లక్ష్మీకాంత్‌రెడ్డి, రామన్‌గౌడ్, ప్రకాష్‌రెడ్డి, రమేష్‌గౌడ్, కండెహరిప్రసాద్, పీజే బాబు, జయప్రద, ధర్మానాయక్, హనుమంతు, వెంకటయ్య, మహమూద్, బస్తిరాం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీహరిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యులు